నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 10 నవంబర్ 2023 FRIDAY, NOVEMBER 10, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




## అబద్ధాల రేవంత్

ఆదిలాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజీనామా చేసిన కాంగ్రెస్ నాయకులు

- రాంచంద్రారెడ్డి మాలో ఒకరికి టికెట్ ఇవ్వమన్నారు..
- శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వమన్నారనే ది తప్పుడు ప్రచారం
- ఇద్దరు గుడుల్లో ప్రమాణం చేస్తారా అని సవాల్
- అధికారంలోకి రాక ముందే దోపిడీ మొదలు పెట్టిండు
- స్వతంత్ర అభ్యర్థిగా సంజీవ్‌రెడ్డిని నిలబెడుతాం..
- కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సాజిద్ ఖాన్, సుజాత, సంజీవ్‌రెడ్డి డిమాండ్

..2లో

# నామినేషన్ల జాతర

**మూడు నియోజకవర్గాల్లో ఒకే రోజు దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు**

..8లో

- అధికారులకు పత్రాలు అందజేసిన అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్
- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసి దాఖలు
- భారీ ర్యాలీగా తరలివెళ్లిన గులాబీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
- నేటితో ముగియనున్న ప్రక్రియ



నిర్మల్ అర్బన్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్ అర్బన్ : భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



ముధోల్ : విఠల్ రెడ్డి..



ఉట్నూర్ : ఖానాపూర్‌కు భూక్యా జాన్సన్ నాయక్..

**నిర్మల్ జిల్లాలో** గురువారం నామినేషన్ల కోలాహలం నెలకొంది. తమ సెంటిమెంట్‌ను అనుసరించి గుడుల్లో ప్రత్యేక పూజలు, దర్గాలు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆదిలాబాద్‌లో జోగు రామన్న, బోథ్‌లో అనిల్ జాదవ్‌లు ఇప్పటికే నామినేషన్లు వేశారు. తాజాగా గురువారం నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ముథోల్‌లో విఠల్‌రెడ్డి, ఖానాపూర్‌లో జాన్సన్ నాయక్ దాఖలు చేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ సంపూర్ణమైంది. పలు చోట్ల అభ్యర్థులు భారీ ర్యాలీగా కుటుంబ సభ్యులతో తరలివెళ్లి అధికారులకు అందజేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ కేంద్రాలు గులాబీమయం అయ్యాయి. కొందరు ఈ రోజే రెండో సెట్ వేయగా.. మరి కొందరు చివరి రోజైన శుక్రవారం(నేడు) రెండో సెట్ దాఖలు చేయనున్నారు. - మంచిర్యాల, నవంబర్ 9(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# ప్రజలే నా సైన్యం

## బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జనమే మా బలగం

- మీకు అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం కల్పించండి..
- బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపించండి..
- మీ ఆశీర్వాదంతో బోథ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు గెలిపిస్తాయనే నమ్మకం ఉంది..
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి..
- గిరిజనులకు పోడు పట్టాలు.. పది శాతం రిజర్వేషన్లు అమలు
- 'నమస్తే'తో బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్ కుమార్

**'భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులే మా బలం.. బలగం. గులాబీ శ్రేణులే మా సైన్యం. బీఆర్ఎస్ గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే మీ స్నేహితుడిగా, బంధువుగా, ఇంట్లో మనిషిగా, సైనికుడిగా సేవ చేస్తా. మీ మధ్యే ఇరవై ఏండ్లుగా ఉంటున్నా. ప్రజల బాధలు, ఆశలు, ఆశయాలు, సమస్యలు నాకు బాగా తెలుసు. వాటి పరిష్కారానికి నా శాయశక్తులా కృషి చేస్తానని మాటిస్తున్నా. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో దూసుకెళ్లేట్టు చేస్తా. నాకు టికెట్ కేటాయించినప్పటి నుంచి ప్రతి గడపకూ తిరిగా. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తమ ఇంటి బిడ్డగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. వృద్ధులు ఆత్మీయతగా మాట్లాడుతున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని భావిస్తున్నా.' అని బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'నమస్తే'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

- ఆదిలాబాద్, నవంబర్ 9(నమస్తే తెలంగాణ)

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW



'నమస్తే'తో మాట్లాడుతున్న జాదవ్ అనిల్‌కుమార్

..4లో